ప్రజాశక్తి

శనివారం 2 ఆగస్టు 2025   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

మాట్లాడుతున్న ప్రబీర్ పురకాయస్థ

అప్రకటిత ఎమర్జెన్సీతో స్వేచ్ఛకు విఘాతం

ప్రజాశక్తి వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న ప్రబీర్ పురకాయస్థ, ఆలపాటి సురేష్‌కుమార్ తదితరులు

- న్యూస్‌క్లిక్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ
- మోటూరు హనుమంతరావు స్మారకోపన్యాసంలో మోడీ ప్రభుత్వంపై విమర్శలు
- ఘనంగా ప్రజాశక్తి ఉత్తమ జర్నలిస్టుల పురస్కార ప్రదానోత్సవం సభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్‌డిఎ పాలనలో అమలవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీతో స్వేచ్ఛకు విఘాతం ఏర్పడిందని న్యూస్‌క్లిక్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ అన్నారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో మోటూరు హనుమంతరావు 24వ స్మారక ఉపన్యాసం చేశారు. 'ప్రజాస్వామ్యం -పత్రికా స్వేచ్ఛ' అంశంపై ప్రబీర్ పురకాయస్థ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ఆధ్వర్యంలో ముగ్గురు ఉత్తమ జర్నలిస్టులకు అవార్డు ప్రదానోత్సవ సభ జరిగింది. సభకు ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ అధ్యక్షత వహించారు. గిరిజన ప్రాంతాల్లో సమస్యలపై అనేక కథనాలు రాసిన శ్రీకాకుళం జిల్లా మురియాపుట్టి ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావుకు మోటూరు హనుమంతరావు 24వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును ప్రబీర్ పుర్కాయస్థ ప్రదానం చేశారు. వి.ఆర్.బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికైన ఎం.శివాజీ (ప్రజాశక్తి బ్యూరో), కోనసీమ జిల్లా రాజోలు ప్రజాశక్తి విలేకరి పి.రాజశేఖర్‌కు మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ప్రముఖ జర్నలిస్టులు తెలకపల్లి రవి, నల్లి ధర్మారావు, బి.తులసీదాస్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా

▶ 2లో

నేడు రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల ద్వారా రైతుల ఖాతాల్లో శనివారం నిధులు జమకానున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.7 వేలు ఇవ్వనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు కలిపి జమచేయనన్నారు. గతేడాది కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ అమలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈఏడాది మళ్లీ అమలు చేయనున్నారు. జిల్లాలో మొత్తం 2,64,566 మంది రైతులు ఉండగా వీరిలో 34,533 మంది అనర్హులుగా నిర్ధారించారు. 2,21,317 మందిని అర్హులుగా నిర్ధారించారు. అర్హులుగా నిర్ధారించిన వారిలోకూడా పలువురికి ఆధార అనుసంధానం జరగక ఇప్పటికే వారి పేర్లు పెండింగ్‌లో చూపిస్తున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కూటమి ప్రభుత్వం కూడా అరెంచెల విధానంతో అర్హులను నిర్ధారించారు. దీంతో పలువురు లబ్ధిదారులకు ఈ పథకం వర్తించే అవకాశం లేదు. ఈకేవైసి పూర్తి కాలేదని, బ్యాంకుల ఆధార్ అనుసంధానం కాలేదని, ఆరెంచల విధానంలో భాగంగా 300 యూనిట్ల విద్యుత్ వినియోగం, సొంత కారు, ఐటీ రిటర్న్‌ల దాఖలు, వెయ్యి అడుగులకు మించి ఇల్లు ఉన్నా, కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లేక ఫించను తీసుకునే వారు ఉన్నా అనర్హులుగా నిర్ధారించారు. అలాగే జిల్లాలో కౌలు రైతులకు ఈపథకం వర్తింపచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. చాలా మంది కౌలు రైతులకు సిసి ఆర్‌సి కార్డులు ఇవ్వకపోవడం, కౌలు రైతులకు సాయంపై నెలకొన్న అస్పష్టత నెలకొంది. జిల్లాలో 46,400 మంది కౌలు రైతులు ఉన్నట్టు గుర్తించినా ఇప్పటి వరకు 13 వేల మందికి సిసిఆర్‌సి కార్డులు ఇచ్చినట్టు చెబుతున్నారు. వీరిలో ఎంత మంది ఈపథకం వర్తింపచేస్తారన్నదీ వేచిచూడాల్సిందే.

12న ఎంఎస్ స్వామినాథన్ జయంతి సభ

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ రైతు వ్యవసాయ కమిషన్ మాజీ చైర్మన్, హరిత విప్లవ పితామహుడు, డాక్టర్ స్వామినాథన్ జయంతి సభను ఈనెల 12న స్థానిక బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ తెలిపారు. రైతు సంఘం, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. 2008లో కేంద్ర ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలపై డాక్టర్

▶ 2లో

వర్సిటీలో 8 కోర్సుల తొలగింపు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత ఐదేళ్లలో ప్రారంభించిన, ప్రారంభంకాని కోర్సుల్లో 8 కోర్సులను ఈ విద్యాసంవత్సరం (2025-26) నుంచి నిలిపివేస్తున్నట్లు రిజిస్ట్రార్ జి.సింహాచలం ఉత్తర్వులిచ్చారు. ఈ కోర్సులపై అధ్యయనం చేసిన కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా స్టాండింగ్ కౌన్సిల్, అకడమిక్ సెనేట్లో చర్చించిన అనంతరం వీసీ కె.గంగాధరరావు నిర్ణయం మేరకు కోర్సులను నిలిపివేస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు.

నిలిపేసిన కోర్సుల్లో 1. ఎంఎ ఫిల్మ్ అండ్ టివి, 2.ఎంఎ ఫొటోగ్రఫీ, 3.కూచిపూడి డాన్స్ మూడేళ్ల సర్టిఫికెట్ కోర్సు, 4. కూచిపూడి రెండేళ్ల డిప్లమా కోర్సు, 5.భరతనాట్యం మూడేళ్ల సర్టిఫికెట్ కోర్సు, 6. భరతనాట్యం రెండేళ్ల డిప్లమో కోర్సులు ఉన్నాయి. వీటితో పాటు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నా వాటిని ప్రారంభించక పోవడంతో 1.స్టోరీ అండ్ స్క్రిప్ట్ రైటింగ్,

▶ 2లో

9 నుంచి శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చివేత

మేయర్, ఎమ్మెల్యేలు, అధికారులతో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చివేత శుక్రవారం నుంచి ప్రారంభం అవుతుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. వివిధ అంశాలపై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్ పనులు వేగంగా సాగుతున్నాయని, రెండు పిల్లర్ల పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఆగస్ట్ 9 తర్వాత మిగతా పనుల కోసం ప్రస్తుతం కూల్చివేత ప్రారంభం అవుతుందన్నారు. మొత్తం 134 కట్టడాలు ఉండగా ఇంకా 74 కట్టడాలకు సంబంధించి స్థలాలు అప్పగించినట్టు తెలిపారు. మిగతావి కోర్టు పరిధిలోఉండటం వల్ల అధికారులు పరిశీలిస్తున్నారన్నారు. నందివెలుగు బ్రిడ్జి పునర్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ఈ పనులు 8 నెలల్లో పూర్తిచేస్తామని కాంట్రాక్టర్లు హామీ ఇచ్చారన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్

▶ 2లో

585.20 అడుగుల వద్ద సాగర్ నీటిమట్టం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

సాగర్ జలాశయ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 590 అడుగులు కాగా ప్రస్తుతం 585.20 అడుగుల వద్ద ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 298.0120 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,988 క్యూసెక్కులు, ఎడమకాల్వ ద్వారా 7684 క్యూసెక్కుల నీటిని, కుడికాల్వకు 8604 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, వరద కాల్వద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుంచి మొత్తం 2,57,342 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

వర్సిటీలో 8 కోర్సుల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

సినిమాటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్, ప్రొడక్షన్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ అప్రిసియేషన్‌లలో సర్టిఫికెట్ కోర్సులు. 2.ఫిల్మ్ మేకింగ్, ఫొటోగ్రఫీ, ఫిల్మ్ డైరెక్షన్ అండ్ యాక్టింగ్ డిప్లమో కోర్సులు నిలిపివేశారు.

రేడియో కో-ఆర్డినేటర్‌గా జ్యోతిర్మయి

వర్సిటీలోని ఎఎన్‌యు రేడియో, రేడియో ప్రాజెక్ట్-2కు కో-ఆర్డినేటర్‌గా జర్నలిజం కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. జ్యోతిర్మయి నియమితులయ్యారు. వర్సిటీలో ఈ విద్యా సంవత్సరం నుంచి క్వాంటం టెక్నాలజీపై మైనర్ కోర్సును ప్రారంభిస్తున్నారు. బి.టెక్, యం.టెక్, ఎంసిఎ విద్యార్థులకు ఈ కోర్సును ఉపయోగపడనుంది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో క్వాంటం టెక్నాలజీ ల్యాబ్ ఏర్పాటుకు న్యూఢిల్లీలోని డిఎసి-ఎన్‌ఎమ్‌ఎమ్ ప్రాజెక్ట్ మంజూరు చేసింది. ఈ పోగ్రాంకు కో-ఆర్డినేటర్గా వీసి వ్యవహరించనున్నారు.

9 నుంచి శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

మూడో దశకు సంబంధించి టెండర్ ప్రక్రియ ఆగస్ట్ 7న ముగుస్తుందన్నారు. ఈ మార్గంలో 41 నిర్మాణాలు తొలగించాల్సి ఉందన్నారు. దాదాపుగా సెప్టెంబరులో పనులు మొదలవుతాయన్నారు. అలాగే రహదారుల విస్తరణ పనులు బ్రాడీపేట, శారదాకాలనీ, నెహ్రూనగర్ ప్రాంతాలల్లో త్వరగా పూర్తి చేయాలన్నారు. నగరంలో ట్రాఫిక్ మళ్లింపు కోసం అగతవరపు పాడు, ఆటో నగర్ మధ్య ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నల్లపాడు చెరువు బొంగరాల బీడు ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందన్నారు. గోరంట్ల వాటర్ ట్యాంక్ పాత కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయకపోవడంతో రద్దు చేసి కొత్త టెండర్లు పిలుస్తామని తెలిపారు. బి.ఆర్. స్టేడియం ట్యాంక్ రూ.2 కోట్ల వ్యయంతో త్వరలో ప్రారంభం కానుందన్నారు. పాత వాటర్ జెడ్ ట్యాంకుల మరమ్మతుల కోసం మిగతా మూడు టెండర్లు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. గుంటూరులో శానిటేషన్ మెరుగైందన్నారు.నగర సుందరీకరణ, పార్కులు అభివృద్ధి, ఫౌంటేన్లు, పెడస్ట్రియన్ జోన్‌లు, ప్లాంటేషన్, గ్రీన్ డివైడర్లు వంటి పనులను త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని), ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, రామాంజనేయులు, నశీర్ అహ్మద్, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

12న ఎంఎస్ స్వామినాథన్ జయంతిసభ

(మొదటి పేజీ తరువాయి)

స్వామినాథన్ కమిషన్ నియమించిందన్నారు. పెట్టుబడికి అదనంగా 50 శాతం ఆదాయం రావాలని, అప్పుడే రైతులు జీవనం కొనసాగించగలరని నివేదిక ఇచ్చిందన్నారు. కానీ అప్పటి ప్రభుత్వం ఆయన సిఫార్సులను అమలు చేయలేదని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదన్నారు. సబ్సిడీలు ఎత్తివేసి, రైతుల్ని నట్టేట ముంచిందన్నారు. ఇప్పటికైనా స్వామినాథన్ సిఫార్సులకు అమలు చేయాలని కోరుతూ దేశ వ్యాప్తంగా ఆయన జయంతి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. కావున గుంటూరులో 12న జరిగే సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ, జె.బాలరాజు, నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, బి.కోటేశ్వరి, చింతల భాస్కరరావు, ఇమ్మడి రామారావు, నాగేశ్వరరావు జంపని రామారావు, భద్రయ్య, జోషి, గంగాధర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

అప్రకటిత ఎమర్జెన్సీతో స్వేచ్ఛకు విఘాతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రబీర్ పురకాయస్థ మాట్లాడుతూ దేశంలో 1975లో విధించిన ఎమర్జెన్సీ కంటే ప్రస్తుతం అమలులో ఉన్న అప్రకటిత ఎమర్జెన్సీ వల్ల భావప్రకటనా స్వేచ్ఛకు విఘాతం ఏర్పడిందన్నారు. అస్సాంలో శరణార్థుల ఏరివేత పేరుతో జరుగుతున్న అరాచకంపై ఎవ్వరూ మాట్లాడటం లేదన్నారు. జాతీయ ఉద్యమంలో కుల, మత, వర్ణ వివక్ష లేకుండా ప్రజలు, నాయకులంతా పాల్గొన్నారని, కానీ నేడు దేశంలో మత ప్రాతిపదికన అంతరాలు పెంచుతున్నారని చెప్పారు. మనుస్మృతి ఆధారంగా దేశంలోని పాలకులు రాజ్యం ఏలుతున్నారని అన్నారు. ఎఐ టెక్నాలజీ వల్ల దేశం తిరోగమనం అవుతుందన్నారు. శాస్త్రవేత్తలకు కూడా సామాజిక బాధ్యత ఉండాలన్నారు. మోడీ పాలనపై మీడియాలో వ్యతిరేక కామెంట్స్, కార్టూన్స్ వచ్చినా భరించలేకపోతున్నారని చెప్పారు. యువతకు సాంకేతికంగా నైపుణ్యను పెంపొందించుకోవాలన్నారు. ప్రజల మధ్య సోదరభావం పెరగాలని, ఒకరికొకరు తోడ్పాటును అందించుకునేలా ప్రజలను సన్మార్గంలో నడిపించాల్సిన పాలకులు మతతత్వం పేరుతో విభజనకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం ద్వారానే దేశం ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుందని, అలాంటి రంగాన్ని మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సాంకేతికంగా వస్తున్న మార్పులతో ఆర్థిక వ్యవస్థ పురోగమించాలని కానీ ఆశించిన స్థాయిలో పురోగమనం లేదన్నారు.

ప్రెస్ అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాశక్తి లాంటి దినపత్రికలు వార్తలతో పాటు పర్సెప్షన్ కూడిన విశ్లేషణలు కూడా క్లుప్తంగా వివరించాలన్నారు. మీడియాలో కూడా భిన్నాభిప్రాయాలకు అవకాశం ఉండాలన్నారు. నిజాయితీతో పనిచేసే ప్రజాశక్తి దినపత్రిక సోషల్ మీడియా వేదికలను కూడా ఉపయోగించుకుని మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో రైతులు, కౌలు రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, ఆశాలు, శ్రామికులు, పీడిత వర్గాల ప్రజల సమస్యలను ప్రజాశక్తి మాత్రమే ప్రతిబింభిస్తుందన్నారు. కరేడులో జరుగుతున్న భూసేకరణ సభలో జిల్లా కలెక్టర్‌కు కేవలం ముగ్గురు రైతులు మాత్రమే అంగీకారం తెలిపితే అందరూ అంగీకారం తెలిపినట్టు ఇతర మీడియాలో రాగా ప్రజాశక్తిలోనే వాస్తవాలు వచ్చాయని తెలిపారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాగతాలను మీడియా సరిగా కవర్ చేయడంలేదని ప్రజాశక్తి కచ్చితత్వంతో కవర్ చేస్తుందని వివరించారు.

ప్రజాశక్తి పూర్వ సంపాదకులు, ఉత్తమ జర్నలిస్టు జ్యూరీ కమిటీ చైర్మన్ తెలకపల్లి రవి మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం వరకు వైసిపి ప్రభుత్వంలో అప్రకటిత ఎమర్జెన్సీ విధించారని టిడిపి నాయకులు ఆరోపించగా ఇప్పుడు వైసిపి అధినేత జగన్ టిడిపి ప్రభుత్వం ఎమర్జెన్సీ రోజులు తలపించేలా పాలన ఉందని చెబుతున్నారని అన్నారు. దేశం మొత్తం ఎన్‌డిఎ పాలనలో 11 ఏళ్ల నుంచి అప్రకటిత ఎమర్జెన్సీ అమలు అవుతోందన్నారు. అనంతరం జర్నలిస్టులు నల్లి ధర్మారావు, ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్, ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ, జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర విభజన తరువాత తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన నవ తెలంగాణ పత్రిక ఎడిటర్ రమేష్, సిజిఎం ప్రభాకర్ ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో కూడిన సందేశాన్ని పంపగా ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్ చదివి వినిపించారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా 5న ధర్నా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇప్పటికే పని చేస్తున్న విద్యుత్ మీటర్ తొలగించి అదానీ కంపెనీ స్మార్ట్ మీటర్ బిగించడాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణం అరండల్‌పేటలో శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లతో ప్రజలపై పెను భారాలు పడతాయని, విద్యుత్ పంపిణీ అదానీ లాంటి బడా కంపెనీల చేతిలోకి వెళుతుందని, తద్వారా కలిగే నష్టాలు, ప్రమాదాలు గుర్తించాలని అన్నారు. పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు వినియోగం పెరిగితే ఇంకా ఎక్కువ వసూలు చేస్తారన్నారు.మీటర్ ఖర్చు రూ 10 వేలు నుండి రూ.17 వేలు వరకు వినియోగదారుల వద్ద కొన్నేళ్లపాటు వసూలు చేస్తారని 2 కోట్ల మీటర్లకు రూ.25 వేల కోట్ల ప్రజలపై భారాలు మోపుతారని తర్వాత దీనిపై ప్రజల గోడు వినే నాథుడే ఉండడన్నారు. ప్రస్తుతం టెలికాం కంపెనీలు రకరకాల ఆఫర్ల ఆశలు చూపి అదనంగా వసూలు చేస్తున్నారని స్మార్ట్ మీటర్లతో రానున్న రోజుల్లో విద్యుత్ పరిస్థితి అలాగే ఉంటుందన్నారు.

నాడు వైసిపి, నేడు కూటమి ఉమ్మడి బాదుడు...

విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మొదటి 9 నెలల కాలంలో రూ.15,485 కోట్ల సర్దుబాటు చార్జీల రూపంలో భారం మోపి గత ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తోందని సిపిఎం నరసరావుపేట 1వ పట్టణ, మండల కార్యదర్శులు షేక్. సిలార్ మసూద్, డి.శివకుమారి విమర్శించారు. కార్పొరేట్, బడా కంపెనీల లాభాలు, అధినేతల జేబులు నింపడం కోసం దుకాణాలకు, పరిశ్రమలకు 6 పైసలుగా ఉన్న విద్యుత్ సుంకాన్ని రూపాయి పెంచితే కూటమి ప్రభుత్వం దానికి చట్టబద్ధత కల్పించిందన్నారు. ముందు కార్యాలయాలకు, ఆ తర్వాత వ్యాపార సంస్థలకు మీటర్లు బిగించారని ప్రస్తుతం ఇళ్లకు బిగిస్తున్నారని వ్యవసాయ ఉచిత విద్యుత్ కు మంగళం పాడతారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లకు, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఈ నెల 5న జరిగే ఆందోళన కార్యక్రమాలు జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వం అందిస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. శుక్రవారం కాకానిలో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి నేరుగా పలువురు లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్ద మొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్ధిదారులకు వివరించారు. శుక్రవారం పింఛన్లు ఏదైనా కారణంతో తీసుకోని వారికి శనివారం పంపిణీ చేస్తామని కలెక్టర్ చెప్పారు.

నియామక పత్రాలు అందిస్తున ఆర్‌డిఒ మధులత

సుదీర్ఘ పోరాటం.. దక్కింది ఫలితం..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అటెండర్, నైట్ వాచ్ మెన్ పోస్టులకు అర్హత కలిగి 15 ఏళ్లుగా ఆయా పోస్టుల భర్తీ కాక ఎదురు చూస్తున్న 7 గురు వి.ఆర్.ఏ లకు ఏపి రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా కమిటీ పోరాటాలకు స్పందించిన అధికారులు పదోన్నతి కల్పించారు. అటెండర్, నైట్ వాచ్‌మెన్‌లుగా ప్రమోషన్ కల్పించి శుక్రవారం రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ కె.మధులత నియామక పత్రాలు అందజేశారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు బందగీ సాహెబ్‌ను కార్యాలయ ప్రాంగణంలో సత్కరించగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట డివిజన్ పరిధిలో ఖాళీగా అటెండర్, నైట్ వాచ్మెన్ పోస్టులు ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడంతో వీఆర్‌ఏలు అటెండర్లుగా, నైట్ వాచ్‌మెన్‌లుగా వెట్టిచాకిరి చేశారన్నారు. ఖాళీ పోస్టులను వీఆర్‌ఏలతో భర్తీ చేయాలన్న లక్ష్యంతో అనేక మార్లు ఎందరో అధికారులను కలిశామని, ఆందోళనలకు ప్రయోజనం దక్కిందన్నారు. ప్రమోషన్లు కల్పించిన ఆర్డీఓకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ముటుకూరులో అన్నదాత సుఖీభవ

ప్రజాశక్తి - వెల్దుర్తి

సూపర్ సిక్స్ హామీలో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నది. ఈ నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గ స్థాయిలో దుర్గి మండలం, ముటుకూరు గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకం అమలు కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరుకానున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం అర్హులైన దాదాపు 38 వేల 835 మంది రైతులకు సుమారుగా రూ. 27.18 కోట్లను వారి బ్యాంకు ఖాతాలలో జమచేయనున్నదని, రైతులంతా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో కోరింది.

ఎన్‌టిఆర్ స్టేడియం ఎన్నికలకు 59 నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడాప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలకు మొత్తం 59 నామినేషన్లు వచ్చాయని జిఎంసి డిప్యూటీ కమిషనర్, ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు తెలిపారు. చివరి రోజు శుక్రవారం 42 నామినేషన్లు వచ్చాయి. మొత్తంగా వైస్ ప్రెసిడెంట్‌కు 8 నామినేషన్లు, ట్రెజరర్‌కు 7 నామినేషన్లు, సెక్రటరీ కి 7 నామినేషన్లు, జాయింట్ సెక్రటరీకి 15 నామినేషన్లు, ఎక్జిక్యూటివ్ బాడిమెంబర్స్‌కు 22 నామినేషన్లు వచ్చాయి.

శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజుని కలిసిన అందే దిలీప్

ఉద్యోగాల కోసం వినతి

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు మండలంలోని గ్రామీణ యువత ఎదుర్కుంటున్న నిరుద్యోగ సమస్యనుద్దేశించి ఈ రోజు తడలో ఉన్న సమీకృత వ్యవస్థాపక కేంద్రంలో శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజుని పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దిలీప్ శుక్రవారం కలిశారు. పొన్నూరు మండల యువతకు ఉద్యోగ కల్పనలో అవకాశాలను కల్పించాలని కోరారు. అనంతరం శ్రీసిటీ మానవవనరుల కేంద్ర సంచాల కులు వెంకటేష్‌ను కలసి పలు రెస్యూమ్‌లు అంద జేసి ఈ ప్రాంత యువతకు ప్రాముఖ్యత నివ్వాలని కోరారు. చైర్మన్ కలిసిన వారిలో క్రిసాలిస్ సర్వీ సెస్ ప్రతినిధి మొహమ్మద్ సినన్ ఉన్నారు.

GENERAL NOTICE
in the court of he Hon□ble Adiional Civil Judge (Senior Division) : Tenali
Cr.I.P. No21/2025

Between :
Kallam Pedda Ramireddy ... Petitioner
And
1. kuchipudi Solman Raju,
S/o Aeervadam, Munnagi
2. Prattipati Esteru Rani
W/o Chandra Ra, Munnangi
3. Pathuri Kamla kumari
W/oGovindar Devadasan, Duggirala
4. Official receiver, Guntur District Court Compound .... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషరు క్రెడిటార్ ఇన్‌సాల్వెంట్ పిటీషను దాఖలు చేసివున్నందున సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 13-8-2025వ తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని యావన్మందికి తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 13-8-2025

వి.రమేష్‌బాబు,
ఆర్.దయా కిరణ్
పిటీషనర్స్ తరపు అడ్వకేట్స్, తెనాలి.
సెల్ : **9966255449**

గ్రీవెన్స్‌కు 78 అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - తుళ్లూరు

గ్రీవెన్స్ డేలో అధికారులకు 78 అర్జీలు అందాయి. భూమి వ్యవహారాలకు సంబంధించి 73, ప్లానింగ్ విభా గంకు 3, ఇన్‌ఫ్రా-1, ఇన్‌ఫ్రా-2కి ఒకటి చొప్పున అర్జీలు అందాయి. గ్రీవెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి సాయి శ్రీనివాస నాయక్, ఎం శేషిరెడ్డి, పిపద్మావతి,జి రవీందర్, జి భీమారావు, ఎజి. చిన్నికష్ణ,కెఎస్ భాగ్యరేఖ,గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(జి ఆర్ ఎం) నోడల్ అధికారి పి జయశ్రీ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్‌ఎస్‌విబి వసంత రాయడు, సిఆర్‌డి ఎ సర్వే విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ జి పాండురంగారావు రామకష్ణన్,డెవలప్‌మెంట్ ప్రమోషన్ జోనల్ జాయింట్ డైరెక్టర్ సిహెచ్ మధుసూదనరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ చెక్కు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి : శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న మంగళగిరి పట్టణం ఇస్లాంపేటకు చెందిన షేక్ అబ్దుల్ గఫార్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 35 వేలు మంజూరయ్యాయి. మంజూరు పత్రాన్ని శుక్రవారం గఫార్ కు అందజేశారు. కార్య క్రమం లో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, అబ్దుల్ మజీద్, మహమ్మద్ ఇబ్రహీం,13వవార్డు అధ్య క్షుడు షేక్‌అమీర్, ప్రధాన కార్యదర్శి షేక్‌అన్వర్ బాష, వి. హనుమాన్, టి. గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న కార్మికులు

241 రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 241వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కే స్టీవెన్, ఏ ఐ ఫ్ టీ యూ న్యూ నాయకులు కే ఆదినారాయణ,కమిటీ సభ్యులు సి. హెచ్ పిచియ్య, ఏనుగుల సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి లోకేష్ గతంలో ఇచ్చిన మేరకు వెంటనే జోక్యం చేసుకొని కార్మికుల సమస్య పరిష్కరించాలని కోరారు. దీక్షల్లో వై రమాదేవి, ఏ విజయశ్రీ, డిసువర్ణ కుమారి, ఎం శారద, డి.రమణమ్మ కూర్చున్నారు. కార్యక్రమంలో షేక్ సుభాని, అసిఫ్, యన్ దుర్గారావు, బి సూర్యప్రకాశరావు, టీ.నాగేశ్వ రావు, ఎంఆశీర్వాదం, డి.మాణిక్యారావు, మహిళలు పాల్గొన్నారు.

రాజధాని రైతుల కౌలు చెల్లింపునకు చర్యలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని రైతులకు ఫేజ్-1 కింద వార్షిక కౌలు చెల్లించడం జరిగిందని, ఫేజ్-2 కింద జమ చేయాల్సిన నగదును సాధ్యమైనంత త్వరగా రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు చేపట్టామని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ చెప్పారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో రైతులు కౌలు చెల్లించాలంటూ అర్జీ అందజేశారు. దీనిపై అదనపు కమిషనర్ మాట్లాడుతూ సాంకేతిక సమస్యలు కారణాలతో కౌలు నగదు జమ కాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాధ్యమైనంత వేగంగా కౌలు నగదు జమయ్యేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. సాంకేతిక సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు సిఆర్‌డిఎ ఐటి విభాగం సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తున్నారని తెలిపారు. సిఆర్‌డిఎ లోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై రైతులు, ఇతరుల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి కొన్నింటిని పరిష్కరించారని ఆయన చెప్పారు. మిగిలిన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఆలసత్వం వద్దని అధికారులకు సూచించినట్లు అదనపు కమిషనర్ చెప్పారు. ప్రతి శుక్రవారం ఉదయం గం10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని కోరారు.

పేరు మార్పు / సవరణ

నేను E సీతా మహాలక్ష్మి R W/o కాగితాల వెంకట మధుసూదనరావు, నివాసం : 3-31, 6వ లైను, ప్రగడ కోటయ్య నగర్, జగ్గడిగుంట పాలెం, తెనాలి మండలం, గుంటూరుజిల్లా. ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు కాగితాల ఈశ్వర సీతా మహాలక్ష్మి గా నమోదు కాబడినది. ఇప్పుడు 10వ తరగతి మార్కుల జాబితా ప్రకారం నా పేరును **E సీతా మహాలక్ష్మి R** W/o **కాగితాల వెంకట మధుసూదనరావు (E.SEETHA MAHA LAKSHMI R W/o KAGITALA VENKATA MADHU SUDHANA RAO)** గా మార్పు చేయుట జరుగుతుంది. కావున నేటి నుండి నా పేరును **E సీతా మహాలక్ష్మి R** గా పిలవబడును. ఆధార్‌కార్డులో మార్పు కొరకు

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, శివ సంజీవ కాలనీ R/D No. 17-12-138/26 కు చెందిన తన్నీరు డేవిడ్ రాజు S/o. ప్రభుదాసు అను నేను పిడుగురాళ్ల M.P.Z.P హైస్కూల్ లో 2022లో 10వ తరగతి పూర్తి చేసి పొందిన పొందిన ఒరిజినల్ సర్టిఫికెట్ (Roll No. REG22 14128302, Memo No. VV161679) లతో ది.26-07-2025న ఇంటి వద్ద నుండి ఆటోలో బస్టాండ్ కు వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రెస్ నందు లేదా నెం. 9381071145 నందు సంప్రదించ గలరని కోరుతున్నాను.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 48/2025

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Governorpeta Branch, Vijayawada.
...Disputant
And
Donta Venkata Pavan Kumar & Others
...Opponents

Notice to Opponent No. 4
1. Rayapati Pavan Kumar, S/o. Subbaiah, R/o. D. No. 26-38-145, 11th Line, 3rd Cross Road, A.T Agraharam, Guntur, Guntur District..
(Opponent No.4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 22-08-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on 22-08-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 22-08-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), NARASARAOPET
I.A. 300/2022 IN I.A. 38/2016
IN O.S. 423/2007

Shaik Kasimbee ... Petitioner/ Plaintiff
Shaik Shameem and others
... Respondents/ Defendants

To,
R11 : Gunda China Anka Rao, S/o Anjaiah, R/o Piduguralla.
R12 : Tanniru Ankamma S/o Rama Rao, Inkollu, Parchuru.
R14 : Shaik Shabbir, S/o Mastan, 16-16-32, Ali Nagar, Sangadigunta, Guntur.

పై నెంబరులో పిటీషనర్ objection ను received చేసుకోమని పై నెంబరు పిటీషన్ దాఖలు చేసి సదరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 20-8-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 20-8-2025

నరసరావుపేట.
ది.2-8-2025 **ఎన్.లక్ష్మీనారాయణ,**
అడ్వకేట్ ఫర్ పిటీషనర్/ప్లెయింటిఫ్.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), NARASARAOPET
I.A. 302/2022 IN I.A. 38/2016
IN O.S. 423/2007

Shaik Kasimbee ... Petitioner/ Plaintiff
Shaik Shameem and others
... Respondents/ Defendants

To,
R11 : Gunda China Anka Rao, S/o Anjaiah, R/o Piduguralla.
R12 : Tanniru Ankamma S/o Rama Rao, Inkollu, Parchuru.
R14 : Shaik Shabbir, S/o Mastan, 16-16-32, Ali Nagar, Sangadigunta, Guntur.

పై నెంబరులో పిటీషనర్ send for amounts కొరకు పిటీషన్ దాఖలు చేసి సదరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 20-8-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 20-8-2025

నరసరావుపేట.
ది.2-8-2025 **ఎన్.లక్ష్మీనారాయణ,**
అడ్వకేట్ ఫర్ పిటీషనర్/ప్లెయింటిఫ్.

గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలోని లామ్ గ్రామ శివారు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రధాన రహదారి వద్ద శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం పడి ఉండడం గమనించిన స్థానికులు వీఆర్వో మధుసూదన రావుకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న వీఆర్వో, తాడికొండ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ జీత్యా నాయక్ మృతదేహన్ని శవ పంచనామా నిమిత్తం గుంటూరు జిజిహెచ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని వయసు షుమారు 70సంవత్సరాలు ఉంటుందని అన్నారు. వీఆర్వో మధుసూదనరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

CHANGE OF SURNAME

I, **BHEMINENI SUBASH CHANDRA BOSE S/o. RANGARAO (old name)** Resident of D.No.4-120, Near Rice Mill, Medikonduru, Guntur District, Andhra Pradesh-522438. My Name has been changed to **BHIMINENI SUBASH CHANDRA BOSE S/o. RANGARAO (New name)**. Hereafter my name is known as **BHIMINENI SUBASH CHANDRA BOSE S/o. RANGARAO.**

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), NARASARAOPET
I.A. 303/2022 IN I.A. 38/2016
IN O.S. 423/2007

Shaik Kasimbee ... Petitioner/ Plaintiff
Shaik Shameem and others
... Respondents/ Defendants

To,
R11 : Gunda China Anka Rao, S/o Anjaiah, R/o Piduguralla.
R12 : Tanniru Ankamma S/o Rama Rao, Inkollu, Parchuru.
R14 : Shaik Shabbir, S/o Mastan, 16-16-32, Ali Nagar, Sangadigunta, Guntur.

పై నెంబరులో పిటీషనర్ sale of item No.11 ని వేలం నిమిత్తం పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 20-8-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 20-8-2025

నరసరావుపేట.
ది.2-8-2025 **ఎన్.లక్ష్మీనారాయణ,**
అడ్వకేట్ ఫర్ పిటీషనర్/ప్లెయింటిఫ్.

దావా సమను
మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, నరసరావుపేట
O.S. No. 36/2024

St. Am□s Social Service Society,
Regd. No. 165/1986,
Rep.by its Vinukonda Branch Manager
Pyreddy Lourdamma ..... వాది
ఎదిరి
1) పలివెల రాజ్యలక్ష్మి (మరియు) వగైరాలు
...... ప్రతివాదులు

(D4) కలియపల్లి శ్రీనివాసరావు @ శ్రీను, S/o (లేటు) నరసింహులు, గుట్టల. ఉమ్మడివరం గ్రామం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్

పై నెంబర్ దావాలో, మీకు దావా సమనులు పంపగా, మీరు తీసుకోనందున, మీకు నోటీసు నిమితమై, శ్రీ కోర్ట్ వారు పేపర్ ప్రకటన ద్వారా దావా సమను పంపుటకు ఆర్డర్ వేసియున్నారు. ది. 20-08-2025 వ తేదికి వాయిదా అయివున్నది. కావున 20-08-2025 వ తేదీన, ఉదయం గం 10.30 నిముషములకు శ్రీ కోర్ట్ వారి యెదుట, మీరు స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరు అయ్యి, మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసి యున్నది. లేనియెడల మీ పరోక్షమందు చట్టప్రకారము తీర్మానించబడునని, ఇందుమూలముగా మీకు తెలియ జేయడమయినది.

వాయిదా తేది : 20-08-2025

శ్రీ డి.వి.డి.నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
నరసరావుపేట,
సెల్ నెం. **9849122871.**



శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము

నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

తక్కువ కొటేషన్ ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు సంబంధించి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు దేవాలయ ప్రాంగణము శుభ్రము చేయుట మరియు బాత్‌రూమ్స్ క్లీనింగ్ చేయు పనుల హక్కులు పొందుటకుగాను **ది 12-08-2025 మంగళవారము ఉదయం గం॥ 10.00** లలోపు ఎగువ సన్నిధి దేవస్థాన కార్యాలయము నందు తక్కువ కొటేషన్లు సమర్పించవలసినదిగా కోరడమైనది.

ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

కోటప్పకొండ క్షేత్రము **వ్యవస్థాపక ధర్మకర్త** **సహాయ కమీషనరు మరియు**
ది 01-08-2025 **కార్యనిర్వహణాధికారి**

అదానీ స్మార్ట్‌మీటర్లు మా ఇళ్లకు పెట్టవద్దు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అదాని స్మార్ట్ మీటర్లు మా ఇళ్లకు పెట్టవద్దు అంటూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం పట్టణంలో 6వ వార్డు గోపి రెడ్డి వారి వీధి లో శుక్రవారం సాయంత్రం జరిగింది. అనంతరం సంతకాల సేకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు పట్టణ కన్వీనర్ జడ రాజ్‌కుమార్ మాట్లాడుతూ అదాని స్మార్ట్ మీటర్లు బిగించితే విద్యుత్ బిల్లులు విపరీతంగా వస్తాయని, ముందుగా రీచార్జి చేయించుకోవాలని అన్నారు. బ్యాలెన్స్ అయిపోతే కరెంట్ సరఫరా ఆగిపోతుందని. మళ్లీ కరెంట్ రావాలంటే రీచార్జి చేయించు కోవాలన్నారు. వాడకాన్ని బట్టి ఉదయం ఒక రేటు, మధ్యాహ్నం ఒక రేటు, సాయంత్రం మరొక్క రేటు ఇలా రేట్లు పెరుగుతాయని ఆమె తెలిపారు. స్మార్ట్ మీటర్ బిగించటానికి అదాని కంపెనీ సిబ్బంది ఏ ఇంటికి బిగించడానికి వచ్చినా ఆ బజార్లో ఉన్న అందరూ ఐక్యంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, షేక్ మస్తాన్‌వలి, హనుమంత రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని కళ్యం టౌన్షిప్‌లోనే వివిధ అపార్ట్‌మెంట్‌లో, ఎస్టీ కాలనీలో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు షేక్ బాబు మాట్లాడుతూ సర్ చార్జీలు, చార్జీలు సర్దుబాటు, చార్జీలు కస్టమ్స్ చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతోటి మునిగే నక్కపై తాటికాయ పడినట్టుగా ప్రజలపై భారాల మోపుతుంటే కేంద్రంలో మోడీ ప్రధాని ఆదాని కంపెనీకి స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని అప్పజెప్పటం అంటే, దేశ సంపదను పెద్దపెద్ద కార్పొరేటర్లకు దోచి పెట్టే విధానంలో భాగమేనని ఆయన విమర్శించారు. ప్రజలు విధానాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని ఆగస్టు 5వ తేదీ గాంధీనగర్ సచివాలయ వద్దకు జరిగే ధర్నాలు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, మహిళా సంఘం నాయకురాలు దేవుళ్ళ భూలక్ష్మి, కాలనీవాసులు షేక్ కాసింబి, చల్ల కోటమ్మ, షేక్ మౌలాలి, తురక పుల్లమ్మ, చల్ల ప్రమీల, తురక పెద్దపుల్లమ్మ, చల్ల వీరయ్య, గొడుగు రాంబాబు, రామకోటేశ్వరరావు పాల్గొన్నారు..

సత్తెనపల్లిలో సంతకాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు, పిడుగురాళ్లలో సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మాటలను ఖేతార చేస్తున్న ఆదాని ఉద్యోగులు..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మా ఇంట్లో బాగున్న విద్యుత్ మీటరు తొలగించి ఆదానీ మీటర్‌ను ఎందు కు బిగిస్తున్నారని ప్రతి విద్యుత్ విని యోగదారులు ప్రశ్నించాలని వినియోగ దారుల ఐక్య వేదిక కన్వీనర్ పెరుబోయిన వెంకటేశ్వర్లు శుక్రవారం కోరారు. అనేక నష్టాలు, కష్టాలున్న ఈ స్మార్ట్ మీటర్లను మా ఇంటికి బిగించవద్దని చెప్పాలన్నారు. అంతే కాక పెంచిన విద్యుత్ సర్దుబాటు, చార్జీలు సరే చార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే ఉదయం ఒక రేటు.. మధ్యాహ్నం మరో రేటు.. రాత్రికి ఒక రేటు చొప్పున ప్రస్తుతం ఉన్న విద్యుత్ చార్జీలను పెంచి వసూలు చేస్తారన్నారు. ఇటీవలే విద్యుత్ శాఖ మంత్రి ఇంటి యజమాని ఆమోదం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగిం చద్దన్న ప్రకటనను సైతం లెక్క చెయ్యకుండా పట్టణంలో ఇంటింటికి మీటర్లు బిగిస్తామని వస్తున్న ఆదాని సిబ్బంది మాటలకు విద్యుత్ వినియోగదారులు ఎవ్వరి మాటలు విలువలున్నాయో అర్థం కావాటంలేదని ప్రజలు తెలుపుతున్నారు. విద్యుత్ శాఖ మంత్రి మాటలు వినకుండా బిగిస్తా మంటే వెటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఆగస్టు ఐదో తేదీన సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రక్కనే ఉన్న గ్రంథాలయం వద్ద ధర్నా జరుగుతుంది. ధర్నా అనంతరం ప్రదర్శనగా విద్యుత్ కార్యాలయాల వద్దకు వినియోగ దారుల అందరు సంతకాలతో కూడి నవినతి పత్రాలను ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ లో ఉన్న,పట్టణ కార్మికులు, కర్షకులు, ఇతర్లు విద్యుత్ విని యోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన ఫీల్డ్ అసిస్టెంట్

నాగరాజు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని రెంటపాళ్ళ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నేలటూరి నాగరాజు కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఏపీ పోలీస్ కానిస్టేబుల్స్ భర్తీకి సంబంధించి తుది ఫలితాలు శుక్రవారం విడుదల చేశారు. నాగరాజు బీఎస్సీ మైక్రో బయాలజీ చదివిన నాగరాజు సంవత్సరం కాలంగా ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఇంటి వద్దనే కానిస్టేబుల్ ఉద్యోగానికి సంబంధించి రాత పరీక్షకు ప్రీపేరయ్యాడు. గతంలో ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు దరఖాస్తు చేసిన నాగరాజు మెయిన్స్ పరీక్షల్లో విజయం సాధించ లేకపోయాడు. చివరి ప్రయత్నంగా కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తల్లితండ్రులు తిరుపతయ్య, పిచ్చమ్మలు వ్యవసాయ కార్మికులుగా పనిచేస్తూ కుమారుడు నాగరాజును డిగ్రీ వరకు చదివించారు. కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కావటం పట్ల తల్లిదండ్రులు భార్యా పిల్లలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన నాగరాజును ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి, ఉపాధి హామీ పథకం ఇన్‌చార్జి ఎపిడి పి.వెంకటనారాయణ అభినందించారు.

సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నేటి ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - యడ్లపాడు

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఫ్యాప్టో సభ్యులు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని లింగారావు పాలెంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫ్యాప్టో సభ్యులు శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా ఫ్యాప్టో ప్రధాన కార్యదర్శి బి.సంపత్‌బాబు మాట్లాడుతూ బదిలీల ప్రక్రియ పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా, నేటికీ ప్రభుత్వం ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బోధనేతర విధుల నుంచి ఉపాధ్యాయులను పూర్తిగా మినహాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఈ ధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫ్యాప్టో సభ్యులు కె.వి.రామిరెడ్డి, బి.సుధాకరరావు, పి.విజయ్‌సామ్యేల్, ఎస్.వరప్రసాదరెడ్డి, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యసేవలందిస్తున్న డాక్టర్ సాయికృష్ణ

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాజుపాలెం మండలం బీరవల్లిపాయ గ్రామంలో సాయికృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, సింగరాజు చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని డాక్టర్ సింగరాజు సాయకృష్ణ తెలిపారు. ఈ వైద్యశిబిరంలో వంద మందికి పైగా రోగులకు సేవలందించామని తెలిపారు. బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో డా.సింగరాజు విద్య, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు ల్యాబ్‌లతో ఒప్పందాలు

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిసిహెచ్ఎస్ ఎం.ప్రసూన

ప్రజాశక్తి-ఈపూరు

రోగులకు మెరుగైన వైద్యం అందించటమే లక్ష్యంగా వైద్య పరీక్షల నిమిత్తం అందుబాటులో ఉన్న ప్రైవేటు ల్యాబ్‌లతో ఒప్పందాలు చేసుకుంటున్నట్లు పల్నాడు జిల్లా డిసిహెచ్ఎస్ ఎం.ప్రసూన తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. తొలుత రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. వైద్యులు, వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పల్నాడు జిల్లా సెకండరీ హెల్త్ సర్వీస్ పరిధిలో మూడు ఏరియా ఆసుపత్రులు, ఏడు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని నరసరావుపేటలోని ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కాన్ అందుబాటులో ఉందని, పవర్ గ్రిడ్ వారి సహకారంతో సిటీ స్కాన్ ఏర్పాటు చేశామన్నారు. ఈపూరులో గతంలో కంటే ఎన్టీఆర్ వైద్య సేవలు తగ్గాయని పెంచేలా చూడాలని సిబ్బందిని ఆదేశించా మన్నారు. ఆయుష్మాన్ భారత్ లో భాగంగా రోగుల వివరాలను నమోదు జరుగుతుందన్నారు. గుండెపోటు బాధితులకు అత్యవసరంగా అందించే టెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్ (ఖరీదు 40వేలు)ను అన్ని ఆసుపత్రులలో అందుబాటులో ఉంచామన్నారు. నాబార్డు నిధులతో పెదకూరపాడు, ఈపూరు ప్రాంతాలలో రూ.5.80 కోట్లతో నూతన భవన నిర్మాణాలు జరుగుతున్నాయని సంవత్సరకాలంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయని సంబంధిత శాఖ, నిర్మాణదారులతో మాట్లాడి త్వరలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడ తామన్నారు. సగంలో నిలిచిపోయిన భవన నిర్మాణాన్ని ఎం.ప్రసూన పరిశీలించారు. ఆమెతోపాటు సిపిఓ మాల్యాద్రి, ఆసుపత్రి సూపరింటెండెంట్ హేమలత, వైద్యులు ఉన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న కనకదుర్గ

వేపకంపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా బోల్నెడి కనకదుర్గ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - కారంపూడి

మండలంలోని వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి జరనున్న ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఎంపీటీసీ అభ్యర్థిగా బోల్నెడి కనకదుర్గ శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. గతంలో ఎంపీటీసీగా, ఉపఎంపీపిగా పనిచేసిన వేపకంపల్లి ఎంపీటీసీ కోకా అక్కమ్మ అనారోగ్య కారణంతో మృతిచెండటంతో ఇక్కడ ఎన్నిక అనివార్యం అయింది. శుక్రవారం కనకదుర్గ శ్రీనివాసరావు వేపకంపల్లి నుండి భారీ ర్యాలీగా బయలుదేరి కారంపూడి ఎంపీడిఓ ఆఫీస్ కు చేరుకొని నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి లింగమూర్తికి అందజేశారు. కనకదుర్గతో పాటు బోల్నెడి హైమావతి కూడా నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, గోళ్ళ సురేష్, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, మునుగోటి. సత్యం, మస్తాన్ జానీ, మాజీ ఎంపీపి నాగుల్ నాయక్, సొసైటీ అధ్యక్షులు నాగరపు రామకృష్ణ, కారంపూడి సర్పంచ్ బాలునాయక్, ఎస్పీఆర్ కృష్ణ, మోదీన్‌షా, మండలంలోని పలు గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఎంరెడ్డి కళాశాలలో ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలో గల ఏఎంరెడ్డి స్మారక మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో పెట్లూరివారిపాలెం గ్రామంలో ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ "ధూమపానం చేసేవారితో పాటు ప్రక్క వారు కూడా పొగకు అనారోగ్యానికి గురికావడం ప్రధాన ప్రమాద కారకాలు అయినప్పటికీ, ధూమపానం చేయని వారు సైతం క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. జన్యుశాస్త్రం, పర్యావరణ కారకాలు వంటి అంశాలు ఊపిరితిత్తుల ఆరోగ్యం క్షీణించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రజలు తమ ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో చురుకైన చర్యలు తీసుకోవాలని కోరారు. ముందస్తుగా గుర్తించడం వలన నిశ్శబ్ద క్యాన్సర్ వ్యాధికి వ్యతిరేకంగా పోరాటంలో ప్రాణాలను కాపాడవచ్చున్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే దానిని నివారించవచ్చని దీనిపై ప్రజల్లో అవగాహన పెంచడం అవసరమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. భార్గవ భూషణ్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.అశోక్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు, విద్యార్థులు

సంక్షేమ హాస్టళ్ల తనిఖీ

ప్రజాశక్తి - రెంటచింతల

స్థానిక బీసీ బాలుర, బాలికల, ఎస్సీ బాలుర, గిరిజన సంక్షేమ వసతి గృహాలను ప్రత్యేక అధికారి కె.రాము బాలాజీ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, మెనూ ఎలా ఉన్నది, ట్యూటర్లు పెట్టారా, ఫిల్టర్ వాటర్ అంద చేస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. అలాగే బియ్యం నాణ్యత, కోడిగుడ్లను పరిశీలించారు. వార్డెన్లు స్థానికంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాసరావు, ఎంఈఓ -2 శివ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ మోహన, ఆయా హాస్టళ్ల వార్డెన్లు పాల్గొన్నారు.

నిడమర్రులో

గుండిమెడలో

మేడికొండూరులో

విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిడమర్రు సంతకాల సేకరణ, నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడారు. నిడమర్రు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఎంతో గొప్పగా చెబుతున్న అదానీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేసే ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే విడనాడాలని నిడమర్రు గ్రామంలో కొత్తూరు చెరువులో, చిన్న హై స్కూల్ సెంటర్ వద్ద సంతకాల సేకరణ నిరసన తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జి నాగేశ్వరరావు, కే నాగేశ్వరరావు, కే ప్రకాష్ రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : కార్పొరేట్ కంపెనీల జేబులు నింపేందుకే స్మార్ట్ మీటర్ల ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం తీసుకు

తాడికొండలో

వచ్చిందని సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎం.టి.ఎం.సి పరిధిలోని గుండిమెడ లో శుక్రవారం ఉదయం స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ కు వ్యతిరేకంగా సిఐటియు నాయకులు కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో మోడీ విధానాలనే అనుసరిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇంటింటికి పెట్టేందుకు పూనుకున్నారని అన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్మార్ట్ మీటర్ల బిగింపు వ్యతిరేకించారని, మీటర్లను పగలకొట్టాలని పిలుపు ఇచ్చారని వెంకటరెడ్డి గుర్తు చేశారు. సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ కెవిపిఎస్ నాయకులు నాగ పోగు విజయరాజు, జి బాలు, పాటిబండ్ల సత్యనారాయణ, నాగరాజు, ఏసు పాదం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : స్మార్ట్ మీటర్ బిగింపులను తక్షణమే ఆపాలని రైతు సంఘం మండల కార్యదర్శి చింతల భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం తాడికొండ బస్టాండ్ వద్ద కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఇమ్మడి రామారావు రైతు సంఘం మండల నాయకులు బాణావత్ భద్రయ్య జోజి నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మండల కేంద్రమైన మేడికొండూరులో సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు బి రామకృష్ణ తదితరులు స్మార్ట్ మీటర్లును వ్యతిరేకించానలి కోరుతూ ప్రచారం నిర్వహంచారు.

మానస సరోవరం అభివృద్ధికి చర్యలు

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని ఎన్టీఆర్ మానససరోవర్ పార్కుకు పూర్వ వైభవం కల్పిస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. మానసరోవర్ పార్కును మేయర్ కోవెలమూడి రవీంద్ర, స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్‌తో కలిసి పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బాగానే అభివృద్ధి పొందిన మానససరోవర్, తదుపరి ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పిచ్చిమొక్కలతో నిండిపోయి నిరుపయోగంగా మారిందన్నారు. గుంటూరు నగరానికి సమీపంలో సుమారు 50 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువును సుస్థిరంగా అభివద్ధి చేయాలంటే దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. ప్రభుత్వాలు మారినా, అభివృద్ధి పనులు ఆగకుండా ఉండాలంటే, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రజలకు ఆహ్లాదకరంగా, ఎమ్యూజ్‌మెంట్ పార్కులా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పి-4 విధానం ద్వారా పర్యాటక ప్రాంతంగా మానస సరోవరం అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే నసిర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో అధిక శాతం ప్రజలు పేదలు, మధ్యతరగతి వారే నివసిస్తున్నారని వారికి మౌలిక వసతుల ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అభివద్ధి అనేది నిర్విరామంగా ఇక్కడ కొనసాగాలంటే పిపిపి పద్ధతినే సాధ్యమవుతుందన్నారు. కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల తదితరులు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాలను ఉపేక్షించబోము

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార నిర్మాణాలను ఉపేక్షించబోమని, పట్టాభిపురంలో నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ లేకుండా, నిబంధనలు పాటించకుండా జరుగుతున్న నిర్మాణాన్ని కూల్చి వేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టాభిపురం, స్తంభాలగరువు, మిర్చియార్డ్ రోడ్, విఐపి రోడ్లలో పర్యటించి, ఆయా ప్రాంతాల్లో అనధికార కట్టాడాలు, రోడ్, డ్రైన్ ఆక్రమణలపై తీసుకోవాల్సిన చర్యలపై పట్టణ ప్రణాళికాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ జిఎంసి నుండి నిర్దేశిత భవన నిర్మాణప్లాన్ తీసుకోకుండా, ప్లాన్‌కు

పట్టాభిపురంలో పర్యటించిన కమిషనర్

భిన్నంగా నిర్మాణాలు చేస్తే పట్టణ ప్రణాళిక అధికారులు సదరు నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి, చట్ట ప్రకారం కూల్చి వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ మంజూరుకు అనేక నిబంధనలను సరళతరం చేసినప్పటికీ ప్లాన్ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సచివాలయం పరిధిలో అనధికార, అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే పర్యవేక్షణ చేయాల్సిన సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, అధికారులు ఏమి చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేసి, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపుపై ఇప్పటికే పలు దఫాలు తెలియచేసినప్పటికీ కొందరు మారట్లేదని, అటువంటి ఆక్రమణలను తక్షణం తొలగించాలని ఆదేశించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిపిఆర్‌పై భాష్యంలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

ఆపద సమయంలో వ్యక్తి ప్రాణాలను రక్షించే సిపిఆర్‌పై చిన్ననాటి నుండే విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా, భాష్యం విద్యా సంయుక్తంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక భాష్యం మెయిన్ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ ఇంతటి ముఖ్యమైన అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఫౌండర్, గౌరవ సలహాదారు డాక్టర్ వేమూరి మూర్తి వీడియో సందేశం ద్వారా ప్రాణరక్షణ ప్రక్రియలో సిపిఆర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా కో-ఫౌండర్ డాక్టర్ శ్రీనివాస్ రమక మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రప్రథమంగా భాష్యం విద్యా సంస్థల సహకారంతో ఈకార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించటం జరిగిందన్నారు. హైస్కూల్ విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన కల్పించేందుకు పాఠశాల యాజామాన్యాలను భాగస్వాములను చేస్తూ ప్రాంతీయ భాషల్లో ఈఅవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్డియాక్ అరెస్ట్ సంభవించినప్పుడు సిపిఆర్ ద్వారా వ్యక్తి ప్రాణాలను ఎలా కాపాడాలో ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. గుంటూరు డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆపద సమయంలో వ్యక్తి ప్రాణాలను ఎలా రక్షించాలో అవగాహన కల్పించడం ముదావహమని చెప్పారు. గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా సిపిఆర్‌పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకష్ణ మాట్లాడుతూ ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా సంస్థతో అనుసంధానమై భాష్యం విద్యాసంస్థలలో 5 వేల మంది విద్యార్థులకు 10 రోజుల పాటు బ్యాచ్‌ల వారీగా సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అనంతరం అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. తొలుత పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల సరేంద్రకుమార్, ఇతర అతిథుల చేతులమీదుగా జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు, భాష్యం విద్యాసంస్థల వైస్‌ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కొడాలి లావణ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి, తదితరులు

రాజేష్‌ను అభినందిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్ విభాగాధిపతి

కళ్లం కాలేజి అధ్యాపకులు రాజేష్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

కళ్ళం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం అధ్యాపకులు రాజేష్ ద్రావిడ విశ్వ విద్యాలయం నుండి పిహెచ్‌డి పొందినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. రాజేష్ 'ఏ క్రిటికల్ స్టడీ ఆఫ్ ఎగ్జిస్టెన్ షాలిజం ఇన్‌ది పొయిట్రి ఆఫ్ ఏమిలి డికెన్సన్' అంశంపై పరిశోధన చేశారు. తెనాలి కెబిఆర్‌కె అంబేద్కర్ కాలేజి అధ్యాపకులు డాక్టర్ సుధీర్ సంచాలకులుగా వ్యవహరించారన్నారు. ఈ సందర్భంగా రాజేష్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు, కెరీర్ గైడెన్స్ విభాగాధిపతి డాక్టర్ పి.ఎల్.మాధవరావు రాజేష్‌ను అభినందించారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

సెయింట్ ఆన్స్‌లో తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య.టి అధ్యక్షత వహించగా, కెమిస్ట్రీ విభాగాధిపతి బి.జాయిస్ తల్లిపాల ప్రాముఖ్యతను, తల్లిపాలు ఇవ్వకపోవటం వల్ల కలిగే నష్టాలను, బ్రెస్ట్ సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్.షారూన్‌రోజ్, డి.వి.రమణ, అంజనాదేవి, పి.సంధ్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటోమ్యూటేషన్ ప్రక్రియ పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమయం, ఖర్చులు ఆదా చేస్తుందని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులిశ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జిల్లా రిజిస్ట్రార్ డి.శైలజ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసులతో కలిసి నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు ప్రక్రియని నేరుగా పరిశీలించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 1 నుండి రాష్ట్రంలోని 17 కార్పోరేషన్లలో ఆస్తులకు ఆటోమ్యూటేషన్‌ని అమలు చేస్తుందన్నారు. ఆస్తులకు ఆటోమ్యుటేషన్ విధానంలో మున్సిపాల్టీలలో ఈఆర్పిలోని వివరాలు, రిజిస్ట్రేషన్ శాఖలోని వివరాలతో సరిపోయిన వాటికి వేగంగా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. ఆస్తులు విక్రయించే వారి డాక్యుమెంట్‌లో నూతన డోర్ నంబర్ ఉంటే టెక్నికల్ ఎర్రర్ వస్తుందన్నారు. సదరు అంశాలను ప్రభుత్వం దష్టికి తీసుకెల్తామని, తొలి దశలో ఈ ప్రక్రియ చేపట్టడానికి కొంత సమయం పట్టినప్పటికీ, వారం రోజుల్లో వేగం పుంజుకుంటుందన్నారు. రిజిస్టేషన్ ఆస్తుల మ్యుటేషన్ (ఆస్తుల బదలాయింపు) కోసం జిఎంసికి వచ్చే అవసరం ఉండదని, సమయం, ఖర్చులు కూడా ఆదా అవుతుందన్నారు. పన్నువిధింపు నుండి తప్పించుకునే అవకాశం లేక పోవడం వలన జిఎంసికి కూడా ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నారు. కనుక నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ గోపాల్ పాల్గొన్నారు.

పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - వెల్దుర్తి

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన స్పౌజ్ పింఛన్లను లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయటమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, పలుగురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - మాచర్ల :

బస్సులను నడిపేందుకుఎ అనుభవమున్న డ్రైవర్లు కావాలని మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ వీరాస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగష్టు 15 వ తేదీ నుండి ప్రభుత్వం "ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం" కల్పిస్తున్న సందర్భముగా ఎక్కువ బస్సులు తిరగవలసి వుంటుంది కనుక డ్రైవర్లు ఎక్కువ మంది కావలసి ఉంటుందన్నారు. అందువలన మాచర్ల మరియు పరిసర గ్రామాల వాసులు హెవీ లైసెన్సు కలిగివున్న డ్రైవర్ల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు చెప్పారు.

హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి

ప్రజాశక్తి - మాచర్ల

రెండు దశాబ్దాల నుంచి హౌసింగ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క కుటుంబాలను ఆదుకోవాలని శుక్రవారం రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర హౌసింగ్ చీఫ్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వెల్ఫేర్ చైర్మన్ వర్ల కుమార్ రాజాను అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాతులూరి మరియదాస్, జిల్లా సెక్రెటరీ ఆలీ, మహేంద్ర, ప్రభుదాసు ఇతర ఉద్యోగ సంఘ నాయకులు కలిసి తమకు హెచ్ఆర్ పాలసీతో పాటు, టీఏ, డిఏ ఇప్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పండగలా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పింఛన్ అందజేస్తున్న కోటేశరావు

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగలా సాగుతుందని అన్నవరం పిఏసిఎస్ మాజీ ప్రెసిడెంట్, టిడిపి సీనియర్ నాయకులు పచ్చవ కోటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గ్రామాధికారులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేశారు. గతంలో నిరాదరణకు గురైన వఅద్ధులు, వితంతువులకు రూ 3 వేలు నుండి రూ 4 వేలకు, దివ్యాంగులకు ఇచ్చే రూ 3 వేలు రూ 6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ 10 వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ 15 వేలు అందిస్తుందన్నారు. సామాజిక పెన్షన్ పెంపు, పంపిణీ సాధ్యం కాదని వైసిపి నాయకులు అసత్య ప్రచారం చేశారని గుర్తు చేశారు. స్వయంగా జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పంపిణీ చేస్తున్నారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళుతుంటే ప్రజలు ఆదరిస్తున్నారన్నారు.

అమ్మపాలే బిడ్డకు ఆరోగ్యం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యాని ఇస్తాయని మాచర్ల ఐసిడిఎస్ సీడీపీఓ తోట కృష్ణవేణి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కృష్ణవేణి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణ, మండల పరిధిలో శుక్రవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కృష్ణవేణి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను సామాజికంగా తెలియజేయడం లక్ష్యంగా మాచర్ల నియోజకవర్గ పరిధిలో ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా, తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని ఆమె వివరించారు. తల్లిపాలు రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాల నుండి రక్షించే అవసరమైన పోషకాలు, ప్రతిరోధకాలను అందిస్తుందన్నారు. ర్యాలీలో ఆశావర్కర్లు, ఆంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

తల్లిపాలు తాగే హక్కు ప్రతి బిడ్డకు ఉందని తాళ్లూరు ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్.వెంకటరమణ అన్నారు. శుక్రవారం పెద్దకూరపాడులోని ఎనిమిదో సెంటర్, తాళ్లూరులోని మూడో సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి తెలిపారు. మెడికల్ ఆఫీసర్ మౌనిక, వెలుగొండ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా రక్షణ లభిస్తుందన్నారు. తొలి టీకా ఆరోగ్య కవచం అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు ఇమాంబి, మాధవి, అంగన్‌వాడీ టీచర్లు స్రవంతి, లక్ష్మీ నరసమ్మ, ఇతర టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

పెదకూరపాడు, మాచాయపాలెంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది

మాచర్లలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న సీడీపీఓ కృష్ణవేణి

ప్రజాశక్తి - బెల్లంకొండ

క్రోసూరు ప్రాజెక్టులోని బెల్లంకొండ మండలం మాచాయపాలెం గ్రామం అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌హెచ్‌బి డి. విజయశాంతి పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ బిడ్డకు జన్మనిచ్చినప్పుడు బిడ్డకు ముర్రు పాలు గంటలోపే పట్టించాలని అన్నారు. అదే బిడ్డకు మొదటి టీకా అవుతుందని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు రెండు సంవత్సరాల వరకు పాలు ఇవ్వాలని బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచాయపాలెం సెక్టార్ సూపర్వైజర్ వనిజ, ఏఎన్ఎం ఎం.వాణి, అంగన్వాడీ టీచర్లు పద్మలత, పేరమ్మ, విజయ ఆశా కార్యకర్తలు కోటేశ్వరి , కాంతమ్మ పాల్గొన్నారు.

మాచర్లలో 103 నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల

వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సామాజిక భద్రత కల్పిస్తుందని, పట్టణంలో నూతనంగా 103 పెన్షన్లు మంజూర్యాయని మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అన్నారు. మాచర్ల పట్టణంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. జండా చెట్టు సచివాలయం పరిధిలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబులు పాల్గొని అర్హులకు పెన్షన్ పంపణీ చేశారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమ్మెర దుర్గారావు, కౌన్సిలర్ షేక్ సుభాని, సయ్యద్ అన్వర్, ఖాజా , మొయినా, నసీర్, షరీఫ్, మాజీ కౌన్సిలర్ జానీ, దస్తగిరి, మణికంఠ, అబ్దుల్ రసూల్, చింతపల్లి ముజహర్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

వర్షాకాలంలో సంక్రమించే కీటకజనిత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.రవి, పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ సూచించారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం, దోమల నివారణ చర్యలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి రవి, జిల్లా మలేరియా అధికారి రవీంద్ర, రత్నాకర్‌లు శుక్రవారం పరిశీలించినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.రవి మాట్లాడుతూ ప్రజలు దోమలు పుట్టకుండా అలాగే కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ దోమ జీవితములో నాలుగు దశలు ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ దోమతెరలు వాడుకోవాలని సూచించారు. ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ పి. గౌతమి ఆధ్వర్యంలో బావులలో, నీటి కుంటల్లో దోమ లార్వాలను తినే గంబూషియా చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యర్రా వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి రూరల్ సబ్ యూనిట్ అధికారి షేక్ సుభాన్ బేగ్, ఆరోగ్య విస్తరణ అధికారి పిట్టల శ్రీనివాసరావు గారు, ఆరోగ్య పర్యవేక్షకులు రెహమాన్, - వైశాలి, ఆరోగ్య కార్యకర్తలు పి. శౌరి తేజ , జి. నరసింహారావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చేప పిల్లలను బావిలో వదులుతున్న అధికారులు

కోటేశ్వరరావుకు నివాళులర్పించిన గోపిరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన అన్నవరం గ్రామానికి చెందిన మణికంఠ పౌల్ట్రీ ఫామ్ అధినేత దావులూరి కోటేశ్వరరావుకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరావు శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ క్రితం పౌల్ట్రీ ఫామ్ స్థాపించి ఎందరికో ఉపాధి కల్పించారని కొనియాడారు. వైసిపి రొంపిచర్ల మండల కన్వీనర్ కురగంటి శ్రీనివాస రెడ్డి, రొంపిచర్ల మాజీ సర్పంచ్ గెల్లి చిన్నకోటి రెడ్డి, వైసిపి నాయకులు బీరం భాస్కర్ రెడ్డి, పడాల హనీమిరెడ్డి, పొనుగోటి వెంకట్రావు, వైసిపి రైతు సంఘం అధ్యక్షులు అన్నం పున్నారెడ్డి, ఎస్.సి సెల్ నాయకులు గుండాల వెంకటేష్ గ్రామస్తులు నివాళులర్పించారు.

ఈశ్వర్ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

మండలంలోని కేశానుపల్లి గ్రామంలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, ఎస్ఎం. డెంటల్ కేర్ & ఇంప్లాంట్ సెంటర్ సంయుక్తంగా ఉచిత డెంటల్ క్యాంప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వరరావు తెలిపారు. డాక్టర్లు ఎస్.ఏ. రహమాన్ షరీఫ్, సమీరాలు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ షేక్. మీరావలి, సెక్రటరీ, కరస్పాండెంట్ షేక్. కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్. మస్తాన్ షరీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా, ఎన్ఎస్ఎస్ పిఓ హెచ్. గంగాధర్, కళాశాల అధ్యాపక, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం

ప్రజాశక్తి-ఈపూరు

హైస్కూల్ అభివృద్ధికి బొగ్గరం ఓల్డ్ స్కూల్ సంఘం(బాస్) సభ్యులు సహకారం అందిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు ఎ. రామారావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాట్లాడారు. పాఠశాల అభివృద్ధిలో నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న దాతలను ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ ఎం.వెంకటరామయ్య ఘనంగా సన్మానించారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే ఈ తరహా పెన్షన్ పంపిణీ : పత్తిపాటి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భారతదేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశేనని, సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే ఈ తరహా పెన్షన్ పంపిణీ జరుగుతోందని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో సుమారు 4.79 కోట్ల రూపాయల పెన్షన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మూ డు మండలాలను కలుపుకుంటే చిలకలూరిపేట నియోజక వర్గానికి రూ.10 కోట్లకు పైగా పెన్షన్ల కోసం నిధులు వచ్చా యన్నారు. సీఎం చంద్రబాబు సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలవారోత్సవాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో పట్టణంలోని తూర్పు మాలపల్లిలో వున్న అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. గార్డ్స్ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మీ అధ్యక్షత వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు తల్లిపాలపై అవగాహన కల్పించారు. అలాగే తల్లిపాల విశిష్టతను వివరించే రెండు పేజీల కరపత్రాన్ని పసిబిడ్డల తల్లులకు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ముద్రించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఏ.యన్.యం. శివకుమారి, కార్యకర్తలు, వెంగమ్మ, చంద్రకళ, భాను, నాజియ, షర్మిల, జయబూన్, గార్డ్స్ కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు వడ్లనా చంద్రం, కుల్లి రాజా, జెర్రిపోతుల బుల్లిబాబు, నలమాల దానయ్య, షేక్ బాజీ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

అర్జీ దారులతో మాట్లాడుతున్న జీవీ

వినతులతో వచ్చే ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ వచ్చిన పలు సమస్యలను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించిన పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్ని వేళలా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటున్నామని, ప్రజా దర్బార్‌ల ద్వారా నేరుగా సమస్యలు తెలుసుకుని తక్షణ స్పందన ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు విధానం అని పేర్కొన్నారు. ప్రజా దర్బార్ అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జీవీ ఆంజనేయులు, మళ్లీమళ్లీ వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దీష్టి పెట్టి శాశ్వత పరిష్కార మార్గాలు రూపొందించండి" అని ఆదేశించారు.

ప్రజాశక్తి 7
గుంటూరు
శనివారం 2 ఆగస్టు 2025

విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బదిలీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కె.గోపి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన వేమూరు నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సిహెచ్ వసంతరావును పల్నాడు జిల్లాకు బదిలీ చేశారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న గోపి

విన్నర్స్ కప్‌ను అందుకుంటున్న మోహిత్

స్టేట్ లెవల్ బాడ్మింటన్ విన్నర్ మోహిత్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

తిరుపతిలో శుక్రవారంతో ముగిసిన రాష్ట్రస్థాయి సీనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థి కె. మోహిత్ విన్నర్‌గా నిలిచారు. వర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న మోహిత్ ఇప్పటికే నాలుగైదు సార్లు రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు హాజరయ్యారు. తిరుపతిలో జరిగిన యోనిక్స్ సన్‌రైజ్ స్టేట్ లెవల్ ఛాంపియన్ షిప్ పోటీల్లోనూ మెన్ సింగిల్స్ విన్నర్‌గా నిలిచాడు. చిత్తూరు జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు హాజరయ్యారు. గురువారం సాయంత్రం జరిగిన మెన్స్ ఫైనల్ పోరులో అనిష్ డానీపై మోహిత్ ఘన విజయం సాధించి విన్నర్స్ కప్‌ను చేజిక్కించుకున్నాడు. మోహిత్‌ను యూనివర్సిటీ యాజమాన్యం అభినందించింది.

కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ

మండల వ్యవసాయ అధికారి విజయబాబు

ప్రజాశక్తి - దుగ్గిరాల

పంట నమోదు కార్యక్రమం అనంతరం భూమిలేని కౌలు రైతులకు కూడా బడ్జెట్ కేటాయించి అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేసే ఆలోచన ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు తెలిపారు. శనివారం రైతుల ఖాతాల్లో ఈ పథకం డబ్బులు జమ కానుండగా ఆయన వివరాలు తెలిపారు. మండల వ్యాప్తంగా 8162 మంది రైతుల ఖాతాల్లో రూ.5కోట్ల 38 లక్షలు జమ కానున్నట్లు తెలిపారు.

కౌలు రైతుల పేరుతోనే గుర్తింపు కార్డులివ్వండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంటరుణాలు, పంటల బీమా, ఈ క్రాప్ బుకింగ్ కౌలు రైతుల పేరుతోనే నమోదు చేయాలనీ, కులాలతో సంబంధం లేకుండా అన్న దాత సుఖీభవ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు కోరారు. మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలో శుక్రవారం గ్రామసభ జరిగింది. గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పెదకొండూరు లంక భూములకు సంబంధించి 40 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న రైతు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు, సన్న,చిన్న కారు రైతులకు పట్టాలు, పట్టాదారు పుస్తకాలు మం జూరు చేయాలని కోరుతూ ఎండిఓ శ్రీనివాస రావుకి వినతిపత్రం ఇచ్చారు. పెద్ద కొండూరు లంక భూముల పోరాట కమిటీ అధ్యక్షులు దాసరి విజయలక్ష్మి, కార్యదర్శి లంకి చిట్టిరేఖుక, కె.బుల్లయ్య, బి.మరియదాసు, ఎం. జనార్దనరావు, ఎస్.రాఘవయ్య, ఎం.పుట్లమ్మ పాల్గొన్నారు.

సామాజిక, కొత్త పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో సామాజిక పెన్షన్లను శుక్రవారం పంపిణీ చేశారు. పట్నంలోని రత్నాల చెరువులో జరిగిన పంపిణీ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఆలీం బాష, అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, టిటిడి బోర్డు సభ్యురాలు టి.జానకి దేవి, టిడిపి పట్టణ అధ్యక్షులు పి. మహేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వి. లక్ష్మీపతిరావు పాల్గొన్నారు. పట్టణంలోని 9, 15 వార్డులలో లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. ఆయన మాట్లాడుతూ తొలిరోజునే దాదాపు 91శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులు ఏడుగురికి శుక్రవారం గ్రామ టిడిపి, జనసేన నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో శుక్రవారం కొత్త లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు మేకల రాజా, నాయకులు కోలాంటి మాణిక్యం, తోటకూర ప్రవీణ్, గ్రామ సచివాలయ అధికారిని ప్రియదర్శిని, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

గత వైసిపి ప్రభుత్వం అమరావతి సామాజిక పెన్షన్ను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పునరుద్ధరించిన నెలవారీ రూ.5 వేల పెన్షన్‌ను మండలంలోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారులకు అందజేశారు. తుళ్లూరులో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్.రమణ, టిడిపి నాయకులు కాటా అప్పారావు, నెలకుదిటి చందు, బం డ్ల పట్టాభిరామయ్య, జమ్ములఅనిల్, గూడపాటి శ్రీకాంత్, నిమ్మగడ్డ సురేష్, గద్దం వెంకటేశ్వరరావు, మల్లెల శ్రీరాములు అందజేశారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండల పరిషత్ పరిధిలో సచివాలయంలో సామాజిక పింఛన్లను, నూతన పెన్షన్లను పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇటీవల కొత్తగా మంజూరు చేసిన ఎన్టీఆర్ భరోసా వితంతు (స్పౌజ్) పెన్షన్లు 191 మంది లబ్దిదారులకు ఫిరంగిపురం పంచాయతీ కార్యాలయంలో ఎంపిడీవో శివ సుబ్రహ్మణ్యం అందజేశారు. ఎంపిడీవో మాట్లాడుతూ సంక్షేమం పట్ల ప్రభుత్వం అత్యంత దృష్టి సారించిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మండవ చిన్న నరసింహారావు, నాయకులు పెరికల హృదయ రాజు, పసల తామస్, శేషు, కొండలు, మాబు, తెనాలి రాజు, పంచాయతీ కార్యదర్శి కిషోర్ బాబు పాల్గొన్నారు.

తల్లి పాలల్లో రోగ నిరోధక శక్తి మెండు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

తల్లి పాలు తాగడం వలన పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సిడిపిఓ విజయ లక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రత్తిపాడు మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణిలు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు సులువుగా జీర్ణం అవుతాయనీ, అన్ని పోషకాలు సక్రమంగా అందుతా యని తెలిపారు. బిడ్డ జన్మించిన మొదటి గంటలో తల్లి ముర్రి పాలు తాగించడం వలన బిడ్డకు కామెర్లు రాకుండా నిరోధించవచ్చన్నారు. కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ సిహెచ్ విజయ నిర్మల, సూపర్ వైజర్ భారతి, డాక్టర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రపంచ తల్లి పాలు వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఐసిడిఎస్ పెనుమాక సెక్టర్‌లోని కృష్ణనగర్‌లోని అంగనవాడీ కేంద్రం 6 నెంబర్‌లో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ శిరోమణి, ఏఎన్ఎం ఎం శశి,ఆశా వర్కర్లు కెన్యా జ్యోతి,పి వరలక్ష్మి, వి మరియకుమారి, అంగన్వాడీ టీచర్ దండగల లీల పాల్గొని తల్లి పాల ప్రాధాన్యతను వివరించారు. సూపర్వైజర్ శిరోమణి , ఏఎన్ఎం శశి మాట్లాడుతూ తల్లులు బిడ్డకు పాలు ఇస్తే క్యాన్సర్ బారిన పడకుండా ఉండే అవకాశం ఉందని చెప్పారు. పిల్లలకు రోగ నిరోధిక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు వారు చెప్పిన విషయాలను ఆలకించి కచ్చితంగా పాటిస్తామని చెప్పారు. ఐసిడిఎస్ పెన్ మార్క్ సెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు.

యాజమాన్య ఆస్తి ధృవపత్రంపై అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

శుక్రవారం మండలంలోని వేజెండ్ల గ్రామంలో సమిత్వ గ్రామసభ నిర్వహించారు. సభలో గ్రామాల్లో యాజమాన్య ఆస్తి ధృవపత్రం జారీ చేయుట గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి ఎస్. వేణు గోపాల్ రావు తెలిపారు. గ్రామ సర్పంచ్ జువ్వా హైమావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెవిన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది పాల్గొని గ్రామ కంఠ భూముల నివాస స్థలం గలిగిన ప్రజలు యాజమాన్య ఆస్తి ధృవపత్రం పొందవచ్చని వివరించారు. ప్రభుత్వ శాఖల ఉమ్మడి కార్యాచరణతో గ్రామకంఠంలో దీర్ఘకాలికంగా రిజిస్ట్రేషన్లు కాని ఇంటి నివాస స్థలముల భూముల గురించి విచారించి అర్హులుగా నిర్ణీత సమయంలో తెలియజేస్తారన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి -గ్రేడు 5 వి శిరీష, గ్రామ సర్వేయర్ సూలపాణి సమిత్వ ఉద్దేశాలను ఎలాంటి స్థల వివాదాలు లేకుండా పరిష్కరించుకొని యాజమాన్య ఆస్తి ధృవ పత్రాలు పొందే విధానాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. యాజమాన్య హక్కు పత్రం పొందే విషయంలో పక్క వారితో వివాదాల ఉంటే పరిష్కరించటం కుదరదని అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ఏపీ పోలీస్ పవర్ లిఫ్టింగ్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

కోచింగ్ క్యాంపును ప్రారంభిస్తున్న అభిరాంరెడ్డి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో సంధాని పవర్ లిఫ్టింగ్ అకాడమీ ఫిట్ జోన్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీస్ పవర్ లిఫ్టింగ్ (మెన్, ఉమెన్) కోచింగ్ క్యాంపు శుక్రవారం ఏపీ పోలీస్ స్పోర్ట్స్ అధికారి అభిరాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, జిల్లా కార్యదర్శి షేక్‌సంధాని, కోశాధికారి జి. వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ విజయభాస్కర్, గుంటూరు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు కాసుల ఉదయ్ కిరణ్, పవర్‌లిఫ్టింగ్ పోలీస్‌టీం క్రీడాకారులు నాగేశ్వరరావు, మస్తాన్ వలి, శ్రీనాధ్, శ్రీనివాస్, ధనలక్ష్మి, చైతన్య, సృజనకుమారి, సందాని అకాడమీ క్రీడాకారులు పాల్గొన్నారు. అభిరామ్‌రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్‌లో జరగబోయే ఆల్‌ఇండియా పోలీస్ పవర్‌లిఫ్టింగ్ పోటీలను ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ వారు గుంటూరు జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు మాట్లాడుతూ ఈ కోచింగ్ క్యాంపులో పాల్గొంటున్న పవర్ లిఫ్టర్లు త్వరలో జరగబోయే ఆల్ ఇండియా పోలీస్‌లో మంచి ఫలితాలు సాధించి పత కాలు సాధించాలని కోరారు.

నూతన రిజిస్ట్రేషన్ల విధానాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ అలీంబాష

నూతన రిజిస్ట్రేషన్ల విధానంపై సమీక్ష

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విధానాలలో మార్పు చేస్తూ నూతనంగా ప్రవేశపెట్టిన ఆటో మ్యూటేషన్ టేషన్ ద్వారా తక్కువ సమయంలో సులువుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని కార్పొరేషన్ కమిషనర్ అలింబాష అన్నారు. శుక్రవారం మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆలిం భాష, మంగళగిరి సబ్ రిజిస్ట్రర్ కే. బాలగురవయ్య మాట్లాడుతూ ఈ విధానంతో మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 కార్పొరేషన్, సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఈ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆటోమ్యూటేషన్ రిజిస్ట్రేషన్ విధానంతో మున్సిపాలిటీకి చెల్లించవలసిన ఆస్తి పన్నులు, నీటి బకాయిలను సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో చెల్లించి, కొన్నవారు తమ పేరుపై తక్కువసమయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని వారన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్ రవీంద్రనాథ్

శాస్త్రీయ పద్ధతులతో దంత రక్షణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

శాస్త్రీయ పద్ధతుల ద్వారా పండ్లు తోముకోవటం వలన ఏ వయస్సు వారైనా పళ్ళు కాపాడుకోవచ్చునని సిబార్ దంత వైద్యశాల ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర వైద్యశాలలో శుక్రవారం రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం వారు నిర్వహించిన దంత పరిరక్షణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. దంతాల వ్యక్తిగత పరిశుభ్రత, దంతధావనం గురించి విద్యార్థులకు తెలిపారు. చక్కటి ఆహారం శాస్త్రీయ పద్ధతిలో పళ్ళు తోము కోవటం వలన ఏ వయసులో వారైనా పళ్ళు కాపాడుకోవచ్చు అనే విషయాన్ని నమూనా ద్వారా తెలిపారు. విద్యార్థు లకు బ్రష్షులు, పేస్టులు పంపిణీ చేశారు. క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ త్వరలో పాఠశాలలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన వారికి కళ్లజోళ్ళు అందిస్తామన్నారు. క్లబ్‌ప్రెసిడెంట్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ నేను, నా స్నేహితుడు అనే నినా దంతో పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల పెంపకంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి ఆగస్టు 15 తేదీన బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎం.అర్జునరావు కె.రాజేంద్రప్రసాద్ గుమ్మడి ప్రసాద్ ప్రధానోపాధ్యాయురాలు జయరత్న రాణి సిబార్ దంతవైద్యశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న నరేంద్రరెడ్డి, ఇతరులు

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నిడమర్రు గ్రామానికి చెందిన కట్టె పోగు మాణిక్యం (85) శుక్రవారం మృతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని శ్రీ ఉయ్యూరు నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ఉయ్యూరు నరేంద్ర రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ట్రస్టు ద్వారా రూ. 5వేలు మాణిక్యం కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న కెఎస్ లక్ష్మణరావు

ఫొటోలను పరిశీలిస్తున్న అతిథులు

మోటూరు హనుమంతరావు, బొమ్మారెడ్డి చిత్రపటాల వద్ద అతిథుల నివాళి

సభా ప్రాంగణం వద్ద ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తక ప్రదర్శన

ప్రజానాట్య మండలి కళాకారులు, గాయని లెనిన గేయాలాపన

ఆలపాటి సురేష్‌ను సత్కరిస్తున్న ప్రభీర్ పురకాయస్థ తదితరులు

సత్కారం పొందుతున్న ప్రభీర్ పురకాయస్థ

సత్కారం పొందుతున్న కెఎస్ లక్ష్మణరావు

మాట్లాడుతున్న తెలకపల్లి రవి, నల్లి ధర్మారావు, కెఎస్ లక్ష్మణరావు

మాట్లాడుతున్న ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్

ప్రజాశక్తి పత్రికను చదువుతున్న ఆలపాటి సురేష్

వైభవంగా ఎంహెచ్ అవార్డుల ప్రదానోత్సవం

ప్రజాశక్తి వార్షికోత్సవ, ఉత్తమ జర్నలిస్టుల అవార్డుల ప్రధాన సభ స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో వైభవంగా శుక్రవారం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో సమస్యలపై అనేక కథనాలు రాసిన శ్రీకాకుళం జిల్లా మురియాపుట్టి ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావుకు మోటూరు హనుమంతరావు 24వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును ప్రముఖ పాత్రికేయులు, న్యూస్ క్లిక్ ప్రధాన సంపాదకులు ప్రభీర్ పుర్కాయస్థ ప్రధానం చేశారు. అలాగే వి.ఆర్.బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపిక అయిన ఎం.శివాజీ (ప్రజాశక్తి బ్యూరో), కోనసీమ జిల్లా రాజోలు ప్రజాశక్తి విలేకరి పి.రాజశేఖర్‌కు మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ప్రముఖ జర్నలిస్టులు తెలకపల్లి రవి, నల్లి ధర్మారావు, బి.తులసీదాస్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు. ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ అధ్యక్షత వహించారు. సభలో అవార్డు గ్రహీతలను చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్చుతరావు పరిచయం చేశారు. జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ సభకు స్వాగతం పలకగా జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ వందన సమర్పణ చేశారు. అవార్డుల ప్రధానోత్సం సందర్భంగా ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ అనే అంశంపై న్యూస్ క్లిక్ సంపాదకులు ప్రబీర్ పురకాయస్థ మోటూరు హనుమంతరావు స్మారకోపన్యాసం చేశారు. పురకాయస్థ ఆంగ్ల ప్రసంగాన్ని ప్రజాశక్తి సంపాదకవర్గ సభ్యులు రాంభూపాల్ తెలుగు అనువాదం చేశారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలకపల్లి రవిని సత్కరిస్తున్న నల్లి ధర్మారావు, కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రజాశక్తి రంగవల్లి

సభికులు